Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:6(2), June: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd June 2023
Publication Date:30th June 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.06.40
www.ijmer.in

# వాడ్రేవు గారి కథలలో బాల సాహిత్యం - పరిశీలన

**డా॥ ఆర్.కుసుమ కుమారి**
అసిస్టెంట్ ప్రొఫెసర్
డా॥ వి.యస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ & పి.జి కళాశాల (స్వ)
విశాఖపట్నం.
చరవాణి : 99636 25639

## బాల సాహిత్యం - పరిచయం :

'నేటి బాలలే రేపటి పౌరులు'. అందుకే బాలలుగా ఉన్నప్పుడే వారిలో విలువలు, నీతి, పర్యావరణం, సమాజం పట్ల అవగాహన కల్పించాలి. విలువలనేవి అరవై ఏళ్ళ వయసులో వచ్చేవి కావు. బాల్యం నుంచే నేర్పించాలి. ఈ ఆవశ్యకతను గుర్తించి ఎంతోమంది రచయితలు బాలల కోసం రచనలు చేసారు. ఇలా బాలల కోసం వ్రాయబడిన, ప్రచురితమైన సాహిత్యాన్ని బాల సాహిత్యం అంటారు.

మనం ఎలాంటి విత్తనాలు నాటితే అలాంటి చెట్లే వస్తాయి. అందువలన బాల్యం నుండే మంచి సాహిత్యం అందిస్తే అలాంటి మంచి వ్యక్తిత్వం గల బాలలు తయారవుతారు. గతంలో చెప్పినట్లు ఇప్పటి పిల్లలకు పెద్దలు కథలు చెప్పకపోవడం వలన వారికి జీవనంలో మాధుర్యం దక్కడం లేదు. ఫలితంగా వారు దయ, సానుభూతి, సహాయపడే తత్వం అన్నిటికీ దూరం అయిపోతున్నారు. అందువలన తల్లిదండ్రులు తీరిక చేసుకొని తమ పిల్లలకు బాలల సాహిత్యాన్ని కథల రూపంలో గాని, పాటల రూపంలో గాని అందించాలి.

## రచయిత పరిచయం :

వాడ్రేవు చినవీరభద్రుడు 1962వ సంవత్సరం మార్చి 28వ తేదీన తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా) రాజవొమ్మంగి మండలంలో ఒక చిన్న గిరిజన పల్లె 'శరభవరం'లో జన్మించారు. తల్లి సత్యవతి, తండ్రి విశ్వేశ్వర వెంకట చలపతి. ఈయన ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తత్వశాస్త్రంలో ఎమ్మే చేసారు.

1987లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికై గిరిజన సంక్షేమశాఖలో చేరి 30 ఏళ్ళకు పైగా పని చేసారు. 2013లో వీరికి కన్ఫర్డ్ ఐ.ఏ.ఎస్. ఇవ్వడం జరిగింది. సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులుగా, గిరిజన సంక్షేమశాఖ సంచాలకులుగా ఇలా వివిధ శాఖలలో సేవలందించి పదవీ విరమణ పొందారు.

చినవీరభద్రుడు గారు కవిగా, రచయితగా, వక్తగా, అనువాదకుడిగా, చిత్రకారుడిగా అనేక రంగాలలో తనదైన ముద్ర వేసారు. ఈయన రచనా వ్యాసాంగాన్ని కేవలం ఒకే ప్రక్రియకు పరిమితం చేయాలనుకోలేదు. విస్తృతమైన జీవితానుభవాల్ని తెలియజెప్పాలంటే విస్తృతమైన సాహిత్య ప్రక్రియల వలనే సాధ్యమని నమ్మారు. అందువలన కవిత్వం, కథలు, నవల, యాత్రా చరిత్ర సాహిత్య విమర్శలతో పాటు గాంధీ, కలాం, కబీరు, కాంట్, బషో, ఒకాకురొ కకుజో వంటి రచయితల, కవుల గ్రంథాలను తెలుగులోకి అనువదించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:6(2), June: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd June 2023
Publication Date:30th June 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.06.40
www.ijmer.in

**రాముడు కట్టిన వంతెన – పరిశీలన :**

రాముడు కట్టిన వంతెన అనే బాలల కథ వాడ్రేవు చినవీరభద్రుడు గారు రచించారు. ఈ కథ 21 అక్టోబర్ 2007వ తేదీన ఆదివారం ఆంధ్రజ్యోతి వార సంచికలో ప్రచురించబడింది. ఈ కథను రచయిత తన స్వగతంగా చెప్పుకున్నారు. ఈ కథలో రచయిత తన జీవితానుభవాలను, బాల్య స్మృతులను స్పృశిస్తూ, నేటి బాలల సమున్నత జీవన విధానానికి మనో వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలియజేసారు.

ఈ కథలో ప్రధానమైన పాత్ర రచయిత వాళ్ళ అబ్బాయి సాయి ప్రమోద్. స్నేహం, త్యాగం, ఆదర్శవంతమైన నాయకత్వం వంటి ఉన్నతమైన లక్షణాలు అలవర్చుకున్న పరిపూర్ణమైన బాలుడిగా ఈ పాత్ర ఉంటుంది. రచయిత రామతత్వాన్ని ప్రమోద్ పాత్ర ద్వారా బాలలకు తెలియపరిచారు.

విపరీతంగా పెరిగిపోతున్న నగరీకరణ, పట్టణీకరణ ప్రభావంతో నేటితరం పిల్లలు తమ అమూల్యమైన బాల్యాన్ని కాంక్రీటు గోడల మధ్య ఒంటరిగానో లేదా మొబైల్ ఫోన్లతోనో గడుపుతున్నారు. పిల్లలను సమాజంతో అనుసంధానం చేసేది విద్యతో పాటు లలిత కళలు మరియు క్రీడలు. బాల్యంలోనే వారిలో కళాపోషణ, సాహిత్యాభిలాష, క్రీడాస్ఫూర్తి పెంపొందించడం వలన వారి జీవితంలో ఎదురయ్యే సమస్యలను, కష్టనష్టాలను సులువుగా ఎదుర్కోగలుగుతారని రచయిత ఈ కథ ద్వారా తెలియజేసారు.

ఈ కథలో రచయిత తన బాల్యం నాటి సుమనోహరమైన అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఇప్పటి తరం బాలలు కోల్పోతున్న ఆ సుందరమైన బాల్యాన్ని గుర్తు చేసారు.

"అడవి అంతా మూర్ఛిల్లినట్టుండే ఆ గ్రీష్మకాల అపరాహ్ణాల్ని జీవితకాలం మరువలేను. మాగన్నుగా నిద్రిస్తున్నట్టుండే ఆ గిరిజన గ్రామం అంచుల్లో పండిన మామిడి చెట్ల వనాల మధ్య నుంచొక ఆహ్వానమేదో పిల్లలందరినీ ఊరించేది. అమ్మఒడి లాంటి ఏటి గుమ్ము, ఆ నీళ్ళలో మోకాళ్ళను ముడుచుకుని కూచుని చల్లదనం, వెచ్చదనం సమంగా అనుభవిస్తుండేవాళ్ళం".[1]

రచయిత తన బాల్యం పచ్చని పైరులు, జలపాతాలు, చెట్ల మధ్య ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపారు. సరిగ్గా పరిశీలించి అర్ధం చేసుకోగలిగితే ప్రకృతి మనకెంతో నేర్పిస్తుంది. పిల్లలలో అంతర్లీనంగా ఉన్న శక్తియుక్తులను ప్రకృతి వెలికితీసి వారి సామర్ధ్యాలను, లోపాలను బహిర్గతం చేస్తుంది. అందువలన సాధ్యమైనంతవరకు పిల్లల యొక్క బాల్యం ఒత్తిడి లేకుండా ప్రకృతితో మమేకం అవడం వలన వారు బలమైన మానసిక సామర్ధ్యం కలిగిన వారిగా తయారవుతారని రచయిత అభిప్రాయం.

జర్మన్ తత్వవేత్త ఫ్రోబెల్ పాఠశాలను ఒక తోటగానూ, అందులోని బాలబాలికలను లేత మొక్కలుగానూ, ఉపాధ్యాయులను ఆ మొక్కలకు నీరందించే తోటమాలిగా ఉండాలని నొక్కి వక్కాణించారు. రచయిత కూడా ఈ కథలో ఆ సిద్ధాంతాన్ని సమర్ధించారు.

రచయిత రాముడు కట్టిన వంతెన కథలో రాముని యొక్క ఆదర్శవంతమైన సుగుణాలను పిల్లలకు తెలియజేసారు. పిల్లలలో ఆధ్యాత్మిక దృక్పథాన్ని పెంపొందించడం వలన వారు మొక్కల నుండి వచ్చే పుష్పాల సౌరభాన్ని ఆస్వాదించినట్లు జీవితాన్ని కూడా ఆస్వాదించగలుగుతారని రచయిత ఉద్దేశ్యం.

1. రాముడు కట్టిన వంతెన – ఆదివారం ఆంధ్రజ్యోతి, 21 అక్టోబర్ 2007 – పుట 14

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:6(2), June: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd June 2023
Publication Date:30th June 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.06.40
www.ijmer.in

"ఎన్నో ఏళ్ళుగా నా చుట్టూ ఉన్న సమాజాన్ని చూస్తున్నాను. కానీ రాముడు లాంటి ఒక్క అన్నని, రాముడి లాంటి ఒక్క కొడుకుని, రాముడిలాంటి ఒక్క స్వామిని, రాముడిలాంటి ఒక్క నేతని నేనిప్పటి వరకూ చూడలేకపోయాను". [2]

రచయిత ఈ కథలో సకలగుణాభిరాముడు ఒక గొప్ప సోదరుడిగా, కొడుకుగా, రాజుగా, నాయకుడిగా, ఆదర్శప్రాయంగా ఎలా జీవించాడో పిల్లలకు తెలియజేస్తూ, వారు సన్మార్గంలో నడుచుకోవాల్సిన ఆవశ్యకతను ఉపబోధ చేసారు. ఆదర్శవంతమైన సుగుణాలు కలిగిన విద్యార్థులే భవిష్యత్‌లో సమసమాజ స్థాపన చేయగలరని రచయిత తన అభిప్రాయాన్ని తెలియజేసారు.

బాలలకు ప్రాచీన ఇతిహాసాలైన రామాయణ, భారతాలను కథల రూపంలో చెప్పడం వలన వారిలో ఊహాత్మక శక్తి పెరిగి సృజనాత్మకతను పెంపొందించుకుంటారు. తద్వారా విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెందుతారని రచయిత ఈ కథ ద్వారా తెలియపరిచారు. కానీ నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లలకు ఇతిహాస గాధలు, నీతికథలు వంటివి చెప్పకుండా సెల్‌ఫోన్లు, టీ.వీలకు అలవాటు చేస్తున్నారు. తద్వారా పిల్లలు మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు.

"ఇంతకీ పిల్లవాణ్ణి రామకథలో అంతగా ఏమి ఆకర్షించి ఉంటుంది? వాడి చిన్నప్పుడు రాత్రుళ్ళు నిద్రపుచ్చడానికి ఏదో ఒక కథ చెప్తుండేవాణ్ణి. అన్ని కథల్లోనూ కొద్దిగా సాగదీసి చెప్పగల కథ రామాయణమే కాబట్టి ఎక్కువ రోజులు ఆ కథే చెప్పాను వాడికి. చెప్పిందే మళ్ళా మళ్ళా చెప్పించుకుంటూ వాడెన్నో రాత్రుల్ని రామమయం చేసేసాడు." [3]

రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు గారి అబ్బాయి సాయిప్రమోద్‌కి చిన్నతనంలో రామాయణ కథను, రాముని యొక్క సుగుణాలు ప్రతిరోజూ రాత్రులు నిద్రపోయే ముందు చెప్పేవారు. అందువలన ప్రమోద్ రాముని పట్ల ఆకర్షితుడైనాడు. రాముడిని శక్తివంతమైన మరియు ఆదర్శవంతమైన నాయకుడిగా మనసులో స్థిరపరుచుకున్నాడు.

త్యాగానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడు. పితృవాక్య పరిపాలన కోసం సంతోషంగా రాజ్యాన్ని వదులుకున్నాడు. కొన్నిసార్లు వదులుకోవడంలోనూ ఆనందం ఉంటుందని రామున్ని అనుసరించిన వాళ్ళకు అర్థం అవుతుంది. రాముడు రాజ్యం వదులుకున్నందుకు ఏ రోజూ బాధపడలేదు. ఈ విషయాన్ని రచయిత కథలో ఇలా తెలియజేసారు.

"రాముడిలో గొప్పదనమేమిటంటే తనని అనుసరించిన ప్రతివాణ్ణీ రాముడిగా మార్చేస్తాడు అన్నాడొక మహనీయుడు నాతో... రాముడిని తెలిసి ఇష్టపడ్డాడో, తెలియక ఇష్టపడ్డాడో ఇప్పుడీ పిల్లవాడు కూడా వదులుకోవడంలోని ఆనందాన్ని రుచి చూడడం నేర్చుకున్నాడు." [4]

ఈ కథలో ప్రమోద్ మరియు అతని మిత్రబృందం రామాయణం నాటకం వేయాలనుకున్నారు. కానీ

2. రాముడు కట్టిన వంతెన – ఆదివారం ఆంధ్రజ్యోతి, 21 అక్టోబర్ 2007 – పుట 24
3. రాముడు కట్టిన వంతెన – ఆదివారం ఆంధ్రజ్యోతి, 21 అక్టోబర్ 2007 – పుట 16
4. రాముడు కట్టిన వంతెన – ఆదివారం ఆంధ్రజ్యోతి, 21 అక్టోబర్ 2007 – పుట 21

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:6(2), June: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd June 2023
Publication Date:30th June 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.06.40
www.ijmer.in

ప్రతినాయకుడైన రావణుని పాత్ర చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో ప్రమోద్ తనకు ఎంతో ఇష్టమైన రాముని పాత్ర వదులుకొని రావణుని పాత్ర వేయడానికి ఆనందంగా అంగీకరించాడు. దీన్ని బట్టి ప్రమోద్ అసలైన రామతత్వాన్ని అర్థం చేసుకున్నాడని రచయిత బాలలకు తెలియజేసారు.

'రాముడు కట్టిన వంతెన' కథ ద్వారా రచయిత పిల్లలకు తెలియజేసే ప్రధానమైన అంశం రామతత్వం. రాముడు తండ్రి మాట మీద గౌరవంతో రాజ్యాన్ని వదులుకున్నాడు. కానీ మనుషులని, వారి ప్రేమను వదులకోలేదు. తనకు ఎదురైన సమస్త జీవకోటినీ అక్కున చేర్చుకున్నాడు.

"రాముడు ఎవరిని ఒదులుకున్నాడు? రాముడు నిజంగా తన స్వజనాన్ని వదులుకున్నాడా? తనకి తారసపడ్డ ప్రతి ఒక్కరినీ తన మనుషులుగా చేసుకున్నాడాయన. ద్వీపాల్లాగా ఉన్న మనుష్య సమూహాల మధ్య మనిషికీ, మనిషికీ మద్య సేతువు కట్టాడాయన ఆ వంతెన నేల మీద కట్టింది కాదు హృదయాలను కలుపుతూ కట్టినది."[5]

రాముడు రావణుడితో యుద్ధం కోసం సముద్రంపై నిర్మించిన రామసేతువనే వంతెన గురించి మనందరికీ తెలుసు. కానీ తన చుట్టూ ఉన్న వారి హృదయాలను కలుపుతూ కట్టిన వంతెన గురించి రచయిత 'రాముడు కట్టిన వంతెన' కథ ద్వారా రచయిత తెలియజేసారు.

**ముగింపు :**

'రాముడు కట్టిన వంతెన' అనే కథను రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు గారు బాలల మనోవికాసాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే విధంగా రచించారు. భారతీయ మూలాలను, సంస్కృతీ సాంప్రదాయాలను, ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మరియు వాటి ఆవశ్యకతను రచయిత బాలలకు తెలియజేసారు. ఆదర్శవంతమైన రాముని జీవిత చరిత్రను తెలుసుకోవడం ద్వారా పితృవాక్య పరిపాలన, త్యాగం, ఏకపత్నీవ్రతం, భూతదయ కలిగి ఉండడం, స్వధర్మ పాలన వంటి ఎన్నో సుగుణాలు బాలలు తెలుసుకొని ఆచరిస్తారు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. రాముడు కట్టిన వంతెన – వాడ్రేవు చినవీరభద్రుడు
2. కథాశిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య
3. బోధనా పద్ధతులు – తెలుగు అకాడమీ
4. అంతర్జాల మాధ్యమ కథనాలు

5. రాముడు కట్టిన వంతెన – ఆదివారం ఆంధ్రజ్యోతి, 21 అక్టోబర్ 2007 – పుట 21